# స్వచ్ఛభారత్ పక్కాగా అమలు చేయాలి

## వాసుపల్లికి స్పీకరు సూచన



**స్పీకర్‌ను కలిసి జ్ఞాపికను బహూకరిస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి**

వన్‌టౌన్, న్యూస్‌టుడే: దక్షిణ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని, దీని కోసం పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌కు రాష్ట్ర శాసనసభ స్పీకరు కోడెల శివప్రసాదరావు సూచించారు. విజయనగరం జిల్లా పర్యటనకు వచ్చిన స్పీకరు గురువారం తిరుగు ప్రయాణమయ్యారు. ఈ సందర్భంగా వాసుపల్లి స్పీకరును కలిసి శాలువా కప్పి సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. నియోజకవర్గం పరిధిలో స్వచ్ఛభారత్, స్వచ్ఛ మరుగుదొడ్ల కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని ఈ సందర్భంగా స్పీకరు సూచించారు. తన నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వాసుపల్లి స్పీకరు దృష్టికి తీసుకెళ్లారు.